మల్లెపందిరి నీడలోనా జాబిల్లి... మంచమేసి ఉంచినాను జాబిల్లి...

మా అన్నకు మా చెంద్రికి ఇది తోలి రేయి... నాకిది వరమోయి...

కళ్ళు కుట్టి వెళ్ళకోయి జాబిల్లి...

తెల్లవారనీయకోయి ఈ రేయి...

పడుచు పిల్లకు వయసు నేడే గురుతుకొచ్చింది...

మొరటు వాని మనసు దానికి పులకరించింది...

ఇద్దరికీ ఈనాడు నువ్వే ముద్దు నేర్పాలి...

ఆ ముద్దు చూసి చుక్కలే నిను వెక్కిరించాలి...

మల్లెపందిరి నీడలోనా జాబిల్లి... మంచమేసి ఉంచినాను జాబిల్లి...

పెళ్లి సంబరం ఎన్నడెరుగని ఇల్లు నాది...

పసుపు తాడే నోచుకోని బ్రతుకు నాది...

ఈ పెళ్లి చేసి నేను కుడా ముత్తైదు నైనాను...

ఈ పున్నమే పై జన్మలో నను ఇల్లాలిని చేయాలి....

మల్లెపందిరి నీడలోనా జాబిల్లి... మంచమేసి ఉంచినాను జాబిల్లి...

www.telugulyrics.org